## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 192 | బుధవారం, ఫిబ్రవరి 12, 2025 | ఎడిటర్:వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్ : తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉపఎన్నికలు జరుగుతాయని అన్నారు. ఆ ఎన్నికల్లో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజలే బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు. స్టేషన్ ఘన్‌పూర్‌లోనూ ఉప ఎన్నిక జరుగుతుంది. ఆ ఎన్నికల్లో కడియం శ్రీహరి ఓడి పోతారు. రాజయ్య ఎమ్మెల్యేగా గెలుస్తారని కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే రాజయ్యతో పాటు పలువురు నాయకులు ఎర్రవల్లిలో కేసీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ పై విధంగా మాట్లాడారు.

## ‘మహా’ విషాదం.. మరణంలోనూ వీడని స్నేహబంధం

మహా కుంభమేళా నుంచి తిరిగి వస్తుండగా మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

మ్యాక్సీక్యాబ్‌ను అతివేగంగా దూసుకొచ్చి ఢీకొట్టిన ట్రక్

ఏడుగురు హైదరాబాద్‌వాసుల మృతి రోడ్డునపడ్డ ఏడు కుటుంబాలు

మరణంలోనూ వీడని స్నేహబంధం

ప్రమాదంపై సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ దిగ్భ్రాంతి



# రాజకీయాలకు అతీతంగా వర్గీకరణ

### మంద కృష్ణ మాదిగతో సీఎం రేవంత్

### సమస్యలను మంత్రివర్గ ఉపసంఘం, కమిషన్‌కు వివరించాలని సూచన



హైదరాబాద్: రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా మాదిగ, మాదిగ ఉపకులాలకు మేలు చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో చర్చించి, మంత్రివర్గ ఉపసంఘం వేసి, న్యాయ కమిషన్ వేసి, నివేదికలను వేగంగా తీసుకుని, కేబినెట్‌లో చర్చించి అసెంబ్లీలో నిర్ణయం తీసుకున్నామన్నారు. దీంతో ఎలాంటి న్యాయపర చిక్కులు రావని సీఎం తెలిపారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ మంగళవారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో సమావేశమయ్యారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై సీఎం చిత్తశుద్ధిని ఈ సందర్భంగా మంద కృష్ణ అభినందించారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణలో పలు సమస్యలను

(మిగతా 2వ పేజీలో)



# ఒక్కో శాఖలో వేల సంఖ్యలో పెండింగ్ ఫైళ్లు

### సీఎం చంద్రబాబు అసహనం

### ఇటీవలే మంత్రులకు ర్యాంకులు ఇచ్చిన చంద్రబాబు

### తాజాగా పెండింగ్ ఫైళ్లపై ఆసక్తికర వివరాలు తెలిపిన వైనం

### పెండింగ్ ఫైళ్లను త్వరగా పరిష్కరించాలని ఆదేశాలు

ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబు పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ ఆధారంగా మంత్రులకు ర్యాంకులు ఇచ్చిన సంగతి తెలిసిందే. కాగా, ఒక్కో శాఖలో వేల సంఖ్యలో పెండింగ్ ఫైళ్లు ఉండడం పట్ల ఆయన తాజాగా అసహనం వ్యక్తం చేశారు. పెండింగ్ ఫైళ్లు త్వరగా పరిష్కరించాలని మంత్రులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఏ శాఖలో ఎన్ని పెండింగ్ ఫైళ్లు ఉన్నాయో, ఒక్కో ఫైలు పరిష్కారానికి సగటున ఎంత సమయం పడుతుందో చంద్రబాబు వివరించారు. “జల వనరుల శాఖలో ఒక్కో ఫైలు పరిష్కారానికి సగటున 50 రోజులు పడుతోంది. హోంశాఖలో కీలక ఫైళ్ల క్లియరెన్స్ కు సగటున 47 రోజులు పడుతోంది. సీఎంవోలో ఒక్కో ఫైలు క్లియరెన్స్ కు 30 రోజుల సమయం పడుతోంది. ఐటీ, అసెంబ్లీ వ్యవహారాల శాఖ ఫైళ్ల పరిష్కారానికి సగటున 30 రోజుల సమయం పడుతోంది. ఫైళ్ల పరిష్కారం సగటు సమయం కార్మికశాఖలో 28 రోజులు, పాఠశాల విద్యాశాఖలో 26 రోజులు, ఆర్థిక, అటవీశాఖల్లో 9 రోజుల సమయం పడుతోంది. రెవెన్యూ శాఖలో 11 వేల ఫైళ్లు పెండింగ్ లో ఉన్నాయి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో 14 వేల ఫైళ్లు... నీటిపారుదల శాఖలో 9 వేలు... హోంశాఖలో 7,400 ఫైళ్లు... సాధారణ పరిపాలన శాఖలో 12 వేల ఫైళ్లు పెండింగ్ లో ఉన్నాయి” అని వివరించారు. సచివాలయంలో ఇవాళ సీఎం చంద్రబాబు మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగానే ఆయన పైవ్యాఖ్యలు చేశారు.

# అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి..

### కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో మోసపోయామని ప్రజలు భావిస్తున్నారు: కేటీఆర్

### ప్రజలు తిడుతున్నా సీఎం రేవంత్ రెడ్డి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు

### స్థానిక సంస్థల్లో ఏకగ్రీవాలకు ఖమ్మం జిల్లా మంత్రుల కుట్రలు

### మాజీ మంత్రి పువ్వాడ ఇంట్లో ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నేతల భేటీ



హైదరాబాద్: ‘కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో మోస పోయామని రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు భావి స్తున్నారు. కాంగ్రెస్ నాయకుల గల్లాలు పట్టి ప్రజలు కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. రుణమాఫీ విష యంలో మంత్రుల మధ్య సయోధ్య లేకపోవడంతో తెలంగాణ అధోగతి పాలైంది. ప్రజలు తిడుతున్నా సీఎం రేవంత్ రెడ్డి ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు’ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నివాసంలో జరిగిన ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ స మావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ‘తెలంగాణ ప్రజల కు కాంగ్రెస్ అరచేతిలో స్వర్గం చూపించి అధికా రంలోకి వచ్చింది. సీఎం నియోజకవర్గంతోపాటు తెలంగాణలోని ప్రతీ పనికి సంబంధించిన కాంట్రాక్టు ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రికే దక్కుతున్నాయి. కాంట్రాక్టుల మంత్రి ఇచ్చే కమీషన్ల కోసమే ముఖ్యమంత్రి పనిచేస్తున్నారు. డిప్యూటీ సీఎం 30శాతం కమీషన్లు తీసుకుని

(మిగతా 2వ పేజీలో)



## ఈవీఎంలలో డేటాను చెరిపేయొద్దు

### ఎన్నికల గుర్తుల లోడింగ్ యూనిట్‌ను తనిఖీ చేయాల్సి ఉంది

### ఈ విషయంలో 15 రోజుల్లోపు మీ స్పందన తెలపండి

### ఈసీకి సూచించిన సుప్రీంకోర్టు

# ‘మహా’ విషాదం.. మరణంలోనూ వీడని స్నేహబంధం

ఉప్పల్/మల్లాపూర్: మహా కుంభమేళా ప్రయాణం హైదరాబాద్‌కు చెందిన ఏడు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి తిరుగుప్రయాణంలో ఉన్న ఆ ఇంటి పెద్దల్ని రోడ్డు ప్రమాదం కబళించింది. మరో ఇద్దరిని తీవ్రంగా గాయపర్చింది. మహా కుంభమేళా నేపథ్యంలో వివిధ ప్రాంతాలకు చెందిన 8 మంది స్నేహితులు ఈనెల 8న నాచారం కార్తికేయ నగర్ నుంచి మ్యాక్సీ క్యాబ్‌లో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లారు. ఈ వాహనంలో డ్రైవర్ సహా తొమ్మిది మంది ఉన్నారు. వీరంతా వారివారి కుటుంబాలను పోషించే వారే కావడం గమనార్హం. సోమవారం ప్రయాగ్‌రాజ్‌లో పుణ్యస్నానాలు ఆచరించి, చుట్టుపక్కల ఉన్న ఆలయాల్లో దర్శనాలను పూర్తి చేసుకుని మంగళవారం హైదరాబాద్‌కు తిరుగుపయనమయ్యారు. ఈ విషయం తమ కుటుంబీకులకు ఫోన్ ద్వారా తెలిపారు. అయితే వీరి తిరుగు ప్రయాణం ప్రారంభమైన కొన్ని గంటల్లోనే ట్రక్కు రూపంలో మృత్యువు ముంచుకొచ్చింది. మధ్యప్రదేశ్‌లోని సిహోరా పోలీసుస్టేషన్ పరిధిలోని మోహ్లా%-%బార్గీ గ్రామాల మధ్య వీరి మ్యాక్సీ క్యాబ్ వాహనం ఘోర ప్రమాదానికి గురైంది. కత్నీ వైపు నుంచి జబల్‌పూర్ వైపు వస్తుండగా.. ఓ వంతెనపై ఎదురుగా అతివేగంతో దూసుకొచ్చిన ఓ ట్రక్ బలంగా వారి వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ దుర్ఘటనలో ఏడుగురు అక్కడిక్కడే చనిపోగా... తీవ్రగాయాలపాలైన శ్రీరాం బాలకిషన్ (62), నవీన్‌చారి జబల్‌పూర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ దుర్ఘటనతో నాచారంలోని కార్తికేయ నగర్, శ్రీరాంనగర్, చైతన్యపురిలో విషాదఛాయలు అలముకొన్నాయి. కుంభమేళాకు వెళ్లిన వీరంతా ప్రాణ స్నేహితులని, మంచిచెడులను పంచుకుంటూ కలివిడిగా ఉంటుండేవారని స్థానికులు చెబుతున్నారు. ఎక్కడకు వెళ్లినా కలిసే వెళ్తారని, మరణంలోనూ వీరి స్నేహబంధం వీడలేదని అంటున్నారు.

**సీఎం రేవంత్ దిగ్భ్రాంతి**

మధ్యప్రదేశ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని నాచారం ప్రాంతానికి చెందిన వారు చనిపోయినట్లు సమాచారం



అందడంతో వెంటనే అధికారులను అప్రమత్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య అందేలా అందేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడంపై కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వ అధికారులతో మాట్లాడి మృతుల కుటుంబాలకు అవసరమైన సహాయ, సహకారాలను అందించాలని, గాయపడిన వారికి సరైన చికిత్స అందించాలని కోరారు. ఫోన్‌లో బాధిత కుటుంబసభ్యులతో మాట్లాడి పరామర్శించారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రమాద ఘటనపై విచారం వ్యక్తం చేశారు.

# ఈవీఎంలలో డేటాను చెరిపేయొద్దు

**ఎన్నికల గుర్తుల లోడింగ్ యూనిట్‌ను తనిఖీ చేయాల్సి ఉంది**

**ఈ విషయంలో 15 రోజుల్లోపు మీ స్పందన తెలపండి**

**ఈసీకి సూచించిన సుప్రీంకోర్టు**



న్యూఢిల్లీ: ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్(ఈవీఎం)లలో పోలింగ్‌కు సంబంధించిన సమాచారం(డేటా), ఎన్నికల గుర్తుల లోడింగ్ యూనిట్లలో సమాచారంపై కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది. ఎన్నికలు పూర్తయ్యాక ఓడిన అభ్యర్థి అభ్యర్థన మేరకు ఈవీఎంల వెరిఫికేషన్‌లో భాగంగా ఆయా ఈవీఎంలలోని డేటాను చెరిపేయడం, రీలోడ్ చేసే సంస్కృతిని మానుకోవాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాల ధర్మాసనం ఈసీకి సూచించింది. సింబల్ లోడింగ్ యూనిట్(ఎస్ఎల్‌యూ)ను తనిఖీ చేయాల్సి ఉందని పేర్కొంది. ఈవీఎంలలో మెమొరీని, ఎస్ఎల్‌యూలను తనిఖీచేసేందుకు అవకాశం ఇవ్వాలని అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్(ఏడీఆర్) అనే ఎన్‌జీవో సంస్థ, ఓడిన అభ్యర్థి సర్వ్ మిట్టర్ వేసిన పిటిషన్‌ను మంగళవారం విచారించిన సందర్భంగా సుప్రీంకోర్టు పై విధంగా ఆదేశాలిచ్చింది.

**డేటాను ఎందుకు తొలగిస్తున్నారు?**

ఈసీ జారీచేసిన ఈవీఎం వెరిఫికేషన్ ప్రామాణిక నిర్వహణ విధానం(ఎస్ఓపీ) అనేది ఈవీఎం-వీవీప్యాట్ కేసులో 2024 ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా లేదంటూ ఏడీఆర్ ఈ పిటిషన్‌ను దాఖలుచేసింది. ఈ కేసును విచారిస్తూ ధర్మాసనం “ ఎన్నికలయ్యాక అభ్యర్థి వచ్చి ఈవీఎంలోని మెమొరీని, మైక్రో కంట్రోలర్లను, ఎస్ఎల్‌యూలను ఇంజనీర్‌ను పిలిపించి తనిఖీచేయించాలని కోరితే ఈసీ ఆ ఈవీఎంలలో డేటాను వెరిఫికేషన్‌లో భాగంగా తొలగించకూడదు. అసలు మీరెందుకు డేటాను తొలగిస్తున్నారు?. పాత డేటాను అలాగే ఉంచండి. వెరిఫికేషన్ పేరిట డేటాను చెరిపేసి మళ్లీ అదే డేటాను రీలోడ్ చేయకూడదు. రీలోడింగ్ విధానాన్ని మానేయండి. ఎన్నికలయ్యాక ఇన్నాళ్లూ డేటాను తొలగించేందుకు మీరు అవలంభించిన విధానంపై వివరణ ఇవ్వండి. ఈ విషయంలో స్పందన తెలిపేందుకు మీకు 15 రోజుల గడువు ఇస్తున్నాం. కేసు విచారణను వచ్చే నెల మూడో తేదీతో మొదలయ్యే వారంలో విచారిస్తాం” అని కేంద్ర ఎన్నికల సంఘానికి ధర్మాసనం సూచించింది. ఈవీఎంల వెరిఫికేషన్ కోసం ఒక విధానాన్ని తీసుకు రావాలంటూ గతంలో మాజీ హరియాణా మంత్రి, ఐదుసార్లు ఎమ్మెల్యే కరణ్ సింగ్ దలాల్, హరియాణా అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థి లఖాన్ కుమార్ సింగ్లాలు వేసిన మరో పిటిషన్‌ను ధర్మాసనం కొట్టేసింది. గతంలో కరణ్ ఇలాంటి పిటిషన్ వేశారని గుర్తుచేసింది. బ్యాలెట్ పేపర్ విధానంలోకి మళ్లుదామంటూ వేసిన పిటిషన్‌నూ గత ఏడాది ఏప్రిల్‌లో కోర్టు కొట్టేసింది.

**రూ.40 వేల ఫీజును తగ్గించండి**

ఓడిన అభ్యర్థి ఒకవేళ ఈవీఎంలను తనిఖీ కోసం అభ్యర్థిస్తే అందుకోసం ఆయనపై వేసే ఫీజు భారాన్ని తగ్గించాలని కోర్టు సూచించింది. ఎన్నికల ఫలితాలొచ్చాక 45 రోజులపాటు సింబల్ లోడింగ్ యూనిట్లను, ఈవీఎంలతోపాటే స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచాలి. “అభ్యర్థి వచ్చి అడిగితే ఇంజనీర్‌తో ఈవీఎంలను వెరిఫై చేయించాలి. ఇందుకు ఏకంగా రూ.40,000 ఖర్చు అవుతుందా?. అంత ఫీజును అభ్యర్థిపై వేస్తారా?. ఇది చాలా ఎక్కువ మొత్తం. దీనిని తగ్గించండి” అని ఈసీ తరఫున హాజరైన న్యాయవాది మణీందర్ సింగ్‌ను ధర్మాసనం కోరింది. “ ఈవీఎంల వెరిఫికేషన్ పద్ధతి అనేది కోర్టు ఆదేశాలకు అనుగుణంగా లేదు. ఈవీఎం సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్‌లో ఏదైనా మతలబు ఉందో లేదో తెల్సుకునే స్వేచ్ఛ ఉండాలి” అని ఏడీఆర్ తరఫు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదించారు.

# ‘స్థానిక’ తేదీలపై నేడు స్పష్టత!

**బీసీ రిజర్వేషన్లూ ఖరారయ్యే అవకాశం.. ముఖ్యమంత్రి అధ్యక్షతన జరగనున్న ఉన్నతస్థాయి సమావేశం**

**డెడికేటెడ్ కమిషన్ నివేదికపై చర్చించనున్న సీఎం, మంత్రులు, అధికారులు**

**ఈ నెల 17 లోగానే ఎన్నికల షెడ్యూల్ విడుదలకు చాన్స్.. ఎన్నికల సన్నాహాల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం నిమగ్నం**

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల తేదీలతో పాటు బీసీ రిజర్వేషన్ల ఖరారుపైనా బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఉన్నతస్థాయి సమావేశంలో స్పష్టత వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎస్ శాంతికుమారి, ఆయా శాఖల అధికారులు ఈ భేటీలో పాల్గొననున్నట్లు ప్రభుత్వ వర్గాల సమాచారం. బీసీ రిజర్వేషన్లపై ఏర్పాటైన డెడికేటెడ్ కమిషన్ ఇప్పటికే నివేదికను సమర్పించిన నేపథ్యంలో, నివేదికపై చర్చించి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల కోటాను ఖరారు చేసే అవకాశమున్నట్టు తెలుస్తోంది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపైనా నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని, అదే జరిగితే అయిదారు రోజుల్లోనే అంటే ఈ నెల 17 లోగానే స్థానిక ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ) విడుదల చేయవచ్చని చెబుతున్నారు. అలాగే ముందుగా ఏ ఎన్నికలు జరపాలి?, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలా..?, లేక గ్రామపంచాయతీ ఎన్నికలా?.. ఏయే తేదీల్లో వీటిని నిర్వహించాలి? అనే దానిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

**వారం తేడాతోనే రెండు ఎన్నికలు!**

ముందుగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించినా లేదా ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించినా, వారం రోజుల తేడాతోనే రెండు ఎన్నికలూ నిర్వహించేందుకు ఎస్ఈసీ సిద్ధమైంది. షెడ్యూల్‌ను ప్రకటించాక 21 రోజుల్లోనే ఆ ఎన్నికకు సంబంధించిన ప్రక్రియ అంతా ముగించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎస్ఈసీ వర్గాలు వెల్లడించాయి. ఎన్నికలకు అధికార యంత్రాంగాన్ని సన్నద్ధం చేయడానికి వీలుగా వారం రోజుల్లో సీఎస్, డీజీపీలతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించవచ్చని తెలిసింది. తదనుగుణంగా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ లేదా ప్రత్యక్షంగా ఎస్ఈసీ కార్యాలయంలో సమీక్ష నిర్వహిస్తారని తెలుస్తోంది. ఇప్పటికే ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల వారీగా ఓటర్ల ముసాయిదా జాబితాలను మండలాలు, జిల్లా పరిషత్‌లలో ప్రదర్శించారు. అదేవిధంగా పోలింగ్ స్టేషన్ల గుర్తింపు ప్రక్రియ కూడా మొదలైంది. పోలింగ్ విధుల్లో పాల్గొనే వారికి శిక్షణా కార్యక్రమాలు కూడా మొదలయ్యాయి. ఇవన్నీ ఈ నెల 15 కల్లా పూర్తవుతాయని, షెడ్యూల్ వెలువడిన వెంటనే సంబంధిత అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కార్యరంగంలోకి దిగుతారని పంచాతీరాజ్, ఎస్ఈసీ అధికారులు చెబుతున్నారు.

**తొలుత ఎంపీటీసీ ఎన్నికలే..?**

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ పరంగా క్షేత్రస్థాయిలో చేస్తున్న ఏర్పాట్లు, అధికారులు, సిబ్బంది పరంగా నిర్వహిస్తున్న సమీక్షలను బట్టి చూస్తే మాత్రం ముందుగా మండల, జిల్లా




పరిషత్ ఎన్నికలే జరిగే సూచనలున్నాయి. బుధవారం ఉదయం ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలపై జిల్లా కలెక్టర్లు (హైదరాబాద్ మినహా), అదనపు కలెక్టర్లు (స్థానికసంస్థలు), ఆర్డీవోలు, సీఈవోలకు పంచాయతీరాజ్ శాఖ శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహిస్తోంది. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్లు, ఇతర అధికారులకు కమిషనరేట్ కార్యాలయం నుంచి లేఖ పంపించారు. మరోవైపు క్షేత్రస్థాయిలో ఎన్నికల సన్నద్ధతపై పంచాయతీరాజ్ శాఖ కసరత్తు ముమ్మరం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ల కోటా ఖరారు చేయగానే.. వచ్చే 3,4 రోజుల్లోనే పంచాయతీలు, మండలాలు, జిల్లా పరిషత్‌ల స్థాయిల్లో (స్థానికంగా జీపీలు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు) జనాభాకు అనుగుణంగా ఎక్కడికక్కడ ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను పీఆర్ శాఖ నిర్ణయించనుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధంగా కాకుండా...స్థానికంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీల జనాభా ప్రకారం హెచ్చుతగ్గుల్లో ఉంటాయని అధికార వర్గాల సమాచారం.

# రాజకీయాలకు అతీతంగా వర్గీకరణ

సీఎంకు వివరించగా, వాటిని మంత్రివర్గ ఉపసంఘం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు కె.కేశవరావు, సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

**ఉపసంఘం చైర్మన్ ఉత్తమ్‌తో భేటీ**

ఎస్సీ వర్గీకరణ ఉపసంఘం చైర్మన్, నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో మందకృష్ణ మాదిగ సమావేశం అయ్యారు. సీఎం రేవంత్‌రెడ్డి చేసిన సూచన మేరకు ఉత్తమ్‌తో భేటీ అయ్యారు. మాదిగలకు 9 శాతం కాకుండా 11 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, అలాగే వర్గీకరణలో మాదిగల్లోని కొన్ని ఉపకులాలకు జరిగిన అన్యాయాన్ని వివరించారు.

# అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి..

పనులు చేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారు’ అని కేటీఆర్ మండిపడ్డారు.

**ప్రత్యేక కారణాలతోనే బీఆర్ఎస్‌కు నష్టం**

‘పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఖమ్మంలో అసాధారణ అభివృద్ధి జరిగినా అక్కడి ప్రత్యేక రాజకీయ సమీకరణాల వల్ల బీఆర్ఎస్‌కు కొంత నష్టం జరిగింది. ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నా వరదల సమయంలో ప్రజలకు పైసా ఉపయోగ పడలేదు. కానీ బీఆర్ఎస్ నాయకులు ఓడిపోయినా ఏడాది కాలంగా ప్రజలకు అండగా నిలుస్తున్నారు. అన్ని వర్గాలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి. ఈ ఎన్నికల్లో పోలీసులను అడ్డం పెట్టుకొని ఏకగ్రీవాల కోసం ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు చేస్తున్న కుట్రలను బీఆర్ఎస్ అడ్డుకుంటుంది’ అని కేటీఆర్ హెచ్చరించారు. త్వరలో తాను ఖమ్మం జిల్లాలో పర్యటిస్తానని ప్రకటించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు పువ్వాడ అజయ్, జగదీశ్‌రెడ్డి, మాజీ ఎంపీ నామా నాగేశ్వర్‌రావు, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

**కేసీఆర్ పుట్టిన రోజున ‘వృక్షార్చన’**

బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 17న ప్రతీ ఒక్కరూ మూడు మొక్కల చొప్పున నాటాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ‘వృక్షార్చన’ పేరిట మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను కేటీఆర్ మంగళవారం విడుదల చేశారు.



# మినీ మేడారం.. భక్తజన సందోహం

**నేటి నుంచే సమ్మక్క- సారలమ్మ జాతర**

**ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, తెలంగాణ నుంచి భక్తుల రాక**

**ఏర్పాట్లు చేసిన ములుగు జిల్లా అధికార యంత్రాంగం**

వరంగల్: మినీ మేడారం (మండమెలిగె పండుగ) జాతరకు వేళయ్యింది. వనదే వతలు సమ్మక్క-సారలమ్మ పునఃదర్శనానికి సమ యం ఆసన్నమైంది. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర.. తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర ముగిసిన ఏడాదికి అదే మాదిరిగా మినీ మేడారం జాతరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. బుధవారం నుంచి 15వ తేదీ వరకు జాతర జరగనుంది. ఈ జాతర ప్రారంభానికి వారం రోజుల ముందు గుడిమెలిగె నిర్వహించారు.

**మండమెలిగె ఇలా..**

మేడారంలో నేటినుంచి 15వ తేదీ వరకు మినీ జాతర (మండమెలిగె పండుగ) జరుగనుంది. వారం రోజుల నుంచే భక్తులు తరలివచ్చి వనదేవతలకు మొక్కులు చెల్లిస్తున్నారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల నుంచి సుమారు 10 లక్షల మంది భక్తులు హాజరవుతారని అధికారులు అంచనా వేశారు. జాతరకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని ములుగు కలెక్టర్ దివాకర్ టీఎస్ తెలిపారు. 12న (బుధవారం) మేడారం, కన్నెపల్లిలోని ఆలయాల్లో మండమెలిగె పండుగను సమ్మక్క-సారలమ్మ పూజారులు నిర్వహిస్తారు. మేడారంలో సమ్మక్క పూజారులు అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలు చేసి గ్రామ పొలిమేరలోని తూర్పు, పడమరన ధ్వజస్తంభాన్ని పాతి మామిడి తోరణాలు కడతారు. రాత్రి సమ్మక్క గుడి నుంచి పూజా సామగ్రిని తీసుకొని సమ్మక్క గద్దె వద్దకు వెళ్లి పూజలు నిర్వహిస్తారు. సారలమ్మ పూజారులు కూడా కన్నెపల్లిలో అమ్మవారి గుడిలో పూజలు నిర్వహించి రాత్రి మేడారంలోని గద్దెల ప్రాంగణానికి చేరుకొని అలుకుపూత అనంతరం పూజలు చేస్తారు. రాత్రంతా జాగారం నిర్వహిస్తారు. 13 (గురువారం)న ఉదయం సమ్మక్క- సారలమ్మ గద్దెల నుంచి పూజారులు అమ్మవారి సామగ్రిని తీసుకొని డోలు వాయిద్యాలతో సమ్మక్క గుడికి చేరుకుంటారు. తలస్నానాలు ఆచరించి గుడిలో మరోసారి పూజలు నిర్వహి స్తారు. కన్నెపల్లిలో సారలమ్మ పూజారులు కూడా సారలమ్మ గుడికి వెళ్లి పూజలు చేస్తారు.

# తెలంగాణ సరిహద్దులో ఎన్‌కౌంటర్..కానిస్టేబుల్ మృతి



హైదరాబాద్: తెలంగాణ సరిహద్దులో ఉన్న మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో భద్రతా బలగాలు,మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. మంగళవారం (ఫిబ్రవరి11) జరిగిన ఈ ఎదురు కాల్పుల్లో కానిస్టేబుల్ మహేష్ నాగుల్వార్ మృతి చెందారు. మహేష్‌ను ఘటనాస్థలం నుంచి హెలికాప్టర్ ద్వారా గడ్చిరోలిలోని జిల్లా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మహేష్ మృతిచెందారు.కాగా,ఇటీవలే గడ్చిరోలి ప్రాంతానికి చెందిన పలువురు మావోయిస్టు అగ్రనేతలు సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ ముందు లొంగిపోయిన విషయం తెలిసిందే.అయినా గడ్చిరోలి ప్రాంతంలో మావోయిస్టు ప్రాబల్యం తగ్గలేదనడానికి ఈ ఎన్‌కౌంటరే నిదర్శనమన్న వాదన వినిస్తోంది. మరోవైపు రెండు రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 30 మంది దాకా మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఎన్‌కౌంటర్‌కు సంబంధించిందిగా చెప్తున్న హెలికాప్టర్‌లో నుంచి తీసిన ఓ వీడియో తాజాగా వైరల్ అవుతోంది.





## వెయిట్ లిఫ్టర్ నీలం రాజును సన్మానించిన ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 11, మాచెర్ల.

ఉత్తరాఖండ్లో జరిగిన 38వ జాతీయ క్రీడల్లో భాగంగా, వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో.. మాచర్ల హనుమాన్ వ్యాయామశాల స్టూడెంట్ కొమెర నీలం రాజు ప్రథమ స్థానం సాధించిన సందర్భంగా వెయిట్ లిఫ్టర్ నీలం రాజు, వెయిట్ లిఫ్టింగ్ కోచ్ శివకేశవ యాదవ్, ను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో పల్నాడు ప్రాంత క్రీడాకారులకు అండగా ఉంటామని అన్నారు, మరిన్ని మెడల్స్ సాధించి మన పల్నాడు ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువనేత జూలకంటి అక్కిరెడ్డి, పులుసు రఘునాథరెడ్డి, దుర్గి ఎంపీపీ సునీత సాయి శంకర్, హనుమాన్ జిమ్ కోచ్ ఆది విష్ణు యాదవ్, కోమెర శ్రీనివాసరావు, కొమెర అనంత రాములు, వెయిట్ లిఫ్టర్ మంజుల అశోక్, మల్లికార్జునరావు, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కుందూరి వారి ఓణీలు, పట్టు పంచల కార్యక్రమంలో పాల్గొన్న యాగంటి

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 11, మాచర్ల. కుందూరు వారి ఓణీలు పట్టు పంచల కార్యక్ర మానికి హాజరై వెంకటరెడ్డి కుమార్తె టాన్య లక్ష్మి కావ్య, కుమారుడు నాగ కార్తీక్ రెడ్డి ని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జున రావు ఆశీర్వదించారు.




## పల్నాడు జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నిమిత్తం నామినేషన్ల సమర్పించిన 40 మంది అభ్యర్థులు

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 11, పల్నాడు జిల్లా.

ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎన్నికల నిమిత్తం నామినేషన్ గడువు ముగిసేనాటికి మొత్తం 40 మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు. కాగా సోమవారం నామినేషన్ సమర్పించే గడువు ముగియగా... ఆ ఒక్కరోజే 22 మంది నామినేషన్ వేసినట్లు తాజాగా సమాచారం వెలువడింది. ఈ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ నామినేషన్ వేయగా, వైసిపి బరిలో నుంచి తప్పుకుంది. కాగా పీడీఎఫ్ పార్టీ అభ్యర్థిగా లక్ష్మణరావు బరిలో నిలుచున్నారు.



## పల్నాడు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఇన్చార్జి ప్రాజెక్టు డైరెక్టర్గా కే.హీరాలాల్ బాధ్యతలు స్వీకరణ

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 11, పల్నాడు జిల్లా. పల్నాడు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఇంఛార్జి ప్రాజెక్ట్ డైరెక్టర్ గా కె.హీరాలాల్ మంగళవారం భాద్యతలు స్వీకరించటం జరిగింది. గతంలో పనిచేసిన డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ బాలునాయక్ పలు ఆర్థికపరమైన అంశాలపై ఆరోపణలు రావడంతో కలెక్టర్ ఆయనను తొలగించారు.

# ప్రచురణార్థం పెన్షనర్స్ కి నెలకు 9వేలు పెన్షన్ అమలు చేయాలి

జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,ఫిబ్రవరి11

ఆల్ ఇండియా కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఈపిఎస్ 95 తలపెట్టిన 2025 ఫిబ్రవరి 11 ఢిల్లీ ధర్నా కార్యక్రమానికి మద్దతుగా, ఈ రోజు విశాఖపట్నం జీవీఎంసీ గాంధీ బొమ్మ వద్ద ఎ. పి. ఆర్. పి. ఎ విశాఖ జిల్లా కమిటీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది.ఈ ధర్నానిద్దేశించి ఆప్రా ప్రధాన కార్యదర్శి ఎస్ కె హుస్సేన్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రవేట్ సంస్థల్లో పనిచేసే పెన్షనర్స్ కి కనీస పెన్షన్ నెలకు తొమ్మిది వేలు రూపాయలతో పాటు పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకొని డీయర్నెస్ అలవెన్స్ (డిఎ)చెల్లించాలని డిమాండ్ చేశారు. “కట్–ఆఫ్ డేట్” లేకుండా అందరికీ హయ్యర్ ఆప్షన్ పొందేందుకు అవకాశం కల్పించాలని, ఈ.పి.ఎఫ్ పెన్షనర్ కు మరియు జీవిత భాగస్వామికి సంపూర్ణ వైద్య సేవలు అందించాలన్నారు.హయ్యర్ ఆప్షన్ దరఖాస్తులను వేగంగా ప్రాసెస్ చేసి అర్హులైన పెన్షనర్లకు గౌరవప్రదమైన జీవితం అందించాలన్నారు.ఈ.పి.ఎఫ్ 95 పెన్షనర్లకు రైల్వే ప్రయాణ రాయితీ పునరుద్ధరించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమానికి శ్రీ దీనబంధు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు యు. వి. ఎస్. ఎన్. వర్మ, రాష్ట్ర కార్యదర్శి కె.సుధాకర రావు, సెయిల్ నాయకులు ఏ.నారాయణ రావు, ఆర్టీసీ నాయకులు తులసి రామ్,



ఏఐసీసీఈపిఎఫ్ పిఏ కమిటీ సభ్యులు కె. ఎం కుమార్ మంగళం, పట్నాయక్, రాము, కె వెంకటరమణ రావు ధర్నా ను ఉద్దేశించి ప్రసంగించారు.

# విద్యార్థులు విద్యార్థి దశ నుంచే నైతిక ఆధ్యాత్మిక విలువలు పెంపొందించుకోవాలి: మెట్టు గోవిందరెడ్డి.

### విద్యార్థినీ ,విద్యార్థులకు బహుమతులు అంద చేసిన శ్రీ రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి.

జన సముద్రం న్యూస్ మాచర్ల, ఫిబ్రవరి 11.శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో (ది 11.2.25) మంగళవారం సాయంత్రం 3 గంటలకు పల్నాడు జిల్లా, రెంట చింతల మండలం, తుమ్మకోట జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థి, విద్యార్థులకు బహుమతులు అందజేసినట్లు శ్రీ రామకృష్ణ సేవాసమతి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు .స్వామి వివేకానంద రామకృష్ణ మిషన్ ను స్థాపించి 125 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా, రాజమండ్రి రామకృష్ణ మిషన్ వారి ఆధ్వర్యంలో శ్రీరామ కృష్ణ సేవా సమితి మాచర్ల వారి సహకారంతో ప్రతి స్కూలు, ప్రతి కాలేజీలో కూడా స్వామి వివేకానంద సాహిత్యం మీద జాగ్రుతి పోటీలు నిర్వహించినట్లు తెలిపారు .ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థి ,విద్యార్థులకు బహుమతి అంద చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామకృష్ణ సేవాసమితి అధ్యక్షుడు మెట్టు గోవింద రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులు విద్యార్థి దశ నుంచే నైతిక, ఆధ్యాత్మిక విలువలు పెంపొందించుకొని, ముఖ్యంగా వివేకానంద సాహిత్యాన్ని అధ్వైతం చేసి, ఆ మహానుభావుడు కలలు కన్నా నవభారత నిర్మాణానికి నాంది పలకాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా క్రమశిక్షణ ,దేశభక్తి అలవర్చుకొని మానవసేవయే మాధవసేవ అన్న, స్వామి వివేకానంద ని స్ఫూర్తిగా తీసుకొని పేద ప్రజల కోసం, సమాజం కోసం, దేశం



కోసం త్యాగం, సేవా చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఇన్చార్జి హెడ్మాస్టర్ సోర్రెడ్డి, రిటైర్డ్ ఎంఈఓ గండ్రకోట వెంకటేశ్వరరావు, ప్రసాద్ మాస్టారు, శ్రీ రామకృష్ణ సేవా సమితి తుమ్మకోట అధ్యక్షులు రామయ్య, సభ్యులు పల్సూరి కిషోర్, శ్రీనివాస రావు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా పది పరీక్షలు నిర్వహణ

### డిఆర్ఓ విజయ సారథి

పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,ఫిబ్రవరి 11:–మార్చి 17వ తేదీ నుంచి నిర్వహించనున్న పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ విజయ సారథి అధికారులను ఆదేశించారు.మంగళవారం స్థానిక కలెక్టర్ లోనే మినీ కాన్ఫరెన్స్ హాలు నందు మార్చి నెల 17వ తేదీన నిర్వహించే 10వ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ముందస్తే ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ కృష్ణప్ప సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలకు 23730 మంది విద్యార్థులు హాజరుకానున్నారన్నారు.పరీక్షల నిర్వహణకు 449 కేంద్రా లను ఏర్పాటు చేసి చీఫ్ సూపరింటెండెంట్లు,రూట్ ఆఫీసర్లు,సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించామన్నారు.పరీక్షలు జరిగే సమయం లో విద్యుత్ అంతరాయం కలుగకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు.వైద్యశిబి రాలను ఏర్పాటు చేయాలన్నారు.పరీక్షలు జరిగి ప్రాంతాలలో ఎక్కడ కూడా జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని పోలీసు అధికారులు,మరియు లేబర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.పరీక్షలు జరుగు సమయంలో ఎవ్వరికి సెల్ ఫోన్ అను మతించబడవు.మార్చి 17 తేదీ నుండి 31 మార్చి వరకు 10 తరగతి పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 వరకు నిర్వహించబడును.ఎక్కడ



ఎలాంటి పొరబాట్లు జరగకుండా జాగ్రత్తగా మీ విధులను నిర్వహించవలెనని అధికారులను ఆదేశించారు. ఆయా పరీక్ష కేంద్రాలలో సెల్ ఫోన్లు భద్రపరుచుటకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మధ్యాహ్నం సమయములో పదో తరగతి ఓపెన్ స్కూల్ మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు 19 పరీక్ష కేంద్రాలలో పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది.సుమారు 780 మంచి అభ్యర్థులు హాజరుకానున్నారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ శ్రీనివాసులు, ఎస్పీడీసీఎల్ ప్రతినిధి రమణ రెడ్డి, లేబర్ అధికారి సూర్యనారాయణ,పోస్టుల అధికారి విజయ సాయి కుమార్,ఆర్టీసీ డిఎం రవిచంద్ర,డీఎంహెచ్వో ఫిరోజ్ బేగం,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం.

జన సముద్రం న్యూస్ మాచర్ల ఫిబ్రవరి 11.

వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో నాగులవరం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సహకారంతో ఈనెల 12న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష కార్యదర్శులుభ వనాసిరవితేజ,బత్తుల వీరబ్రహ్మం తెలిపారు. సోమవారం వాసవి క్లబ్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ స్థానిక రామప్ప దేవాలయంలో బుధవారం ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో కాళ్లు నొప్పులు, ఒళ్ళు నొప్పులు, తెల్ల మచ్చలు, షుగరు, పక్షవాతం బిపి, రోగులకు డాక్టర్ సుధాకర్ పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేస్తారనితెలిపారు. ఈ సమావేశంలో వాసవి క్లబ్ జోన్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు, కోశాధికారి బచ్చు రాజ్ కుమార్, ఫాస్ట్ ప్రెసిడెంట్ లు మేడం నాగేశ్వరావు,తిరివీధి వెంకట నాగేశ్వరావు, రీజియన్ సెక్రెటరీ చుండూరు సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.





## దీర్ఘకాల వ్యాది తో బాధపడుతున్న వ్యక్తి కి 17000 ఆర్థిక సహాయం చేసిన మానవతా సంస్థ

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 11

లక్కీరెడ్డిపల్లి మానవతా కుటుంబ సభ్యులు వైద్య ఆరోగ్య శాఖ లో గతం లో పనిచేసిన కె ఎస్ వర ప్రసాద్ గత 9నెలల నుండి మెదడు మరియు ఊపిరితితులు వ్యాదితో హాస్పిటల్లో హైదరాబాద్, మరియు ప్రస్తుతం తిరుపతి లో చికత్స పో%శీ%దుతో కోమా లో ఉన్నారు ఇప్పటివరకు 50 లక్షులు ఖర్చు చేసారని ఇంకా వైద్యనికి డబ్బులు అవసరమని కుమారుడు మానవతా లక్కిరెడ్డిపల్లి వారిని అడగగా మానవతా సేవాసంస్థ 5000/–, వై. ప్రసాద్ యాదవ్ 5000/–కె. బాలరామరాజు 2000/–బి. దేవేంద్ర 2000/–ఈవి కృష్ణ చైతన్యరెడ్డి 2000/– డి రామచంద్ర 1000/– మొత్తం 17000/– కుమారుడికి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో మానవతా కేంద్ర కమిటీ సభ్యులు వై. ప్రసాద్ యాదవ్, ఛైర్మెన్ ఏ ఎస్ బాల సుబ్రహ్మణ్యం,అధ్యక్ష్యలు డాక్టర్ సఫి నాయక్, కో ఛైర్మెన్ యన్ శివశంకర్ రెడ్డి, కన్వీనర్ అరే శివయ్య, జిల్లా సభ్యులు ఇవి కృష్ణ చైతన్య రెడ్డి, వి వి రమణారావు, కార్యదర్శి ఏ. రామచంద్ర,కోశాధికారి పి రవికుమార్ పక్కిరయ్య పాల్గొన్నారు.

## విద్యార్థినుల భద్రత పై అప్రమత్తంగా ఉండాలి: మాచర్ల రూరల్ సీఐ నఫీజ్ బాషా

జనసముద్రం న్యూస్ విజయపురిసౌత్, ఫిబ్రవరి 11.విద్యార్థినుల భద్రత పై పాఠశాల యాజమాన్యం అప్రమత్తంగా ఉండాలని మాచర్ల రూరల్ సీఐ నఫీజ్ బాషా అన్నారు.మంగళవారం స్థానిక బాలయోగి బాలికల గురుకుల పాఠశాలను సీఐ పరిశీలించారు.పాటశాలలోని సీసీ కెమెరాల పర్యవేక్షణ పై అరా తీశారు.పాఠశాలలోని విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ప్రిన్సిపాల్ మేరీ మంజులను అడిగి తెలుసుకున్నారు. అనుమతి లేనిదే బయట వ్యక్తులను పాటశాలలోకి అనుమతించారదని సిబ్బందికి తెలియజేశారు.సీఐ వెంట విజయపురిసౌత్ ఎస్ ఐ షేక్ మహమ్మద్ షఫీ,సిబ్బంది ఉన్నారు.



## విజయవాడ కనకదుర్గమ్మ ని దర్శించుకున్న దేశావత్ మల్లయ్య

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 11, వెల్దుర్తి.



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు దేశావత్ మల్లయ్య నాయక్ మంగళవారం విజయవాడ కనకదుర్గమ్మ ని కుటుంబ సమేతంగా దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో అమ్మవారికి కొబ్బరికాయ కొట్టి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

# పద్మశాలి సంఘం మండలాధ్యక్షుడిగా పున్న లింగమయ్య

జనసముద్రం ఫిబ్రవరి 11: డిండి :-నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రానికి చెందిన పున్న లింగమయ్యను పద్మశాలి సంఘం డిండి మండలాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా లింగమయ్య మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గ పద్మశాలి సంఘం సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమార్తపు మురళి,రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరందాసు కృష్ణయ్య, నల్లగొండ జిల్లా అధ్యక్షులు పొట్టబత్తిని సత్యనారాయణ మరియు జిల్లా నాయకుల ఆధ్వర్యంలో 8 మండలాల పద్మశాలి సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ప్రకటించినట్లు తెలిపారు. అందులో డిండి గుండ్లపల్లి మండల పద్మశాలి అధ్యక్షులుగా తనను శ్రీ పున్న ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు నల్లగొండ జిల్లా అధ్యక్షులు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతను నల్లగొండ జిల్లా పద్మశాలి సంఘం నియమావళి లోబడి పద్మశాలి సమాజ ఐక్యత, సంక్షేమ మరియు అభివృద్ధి కోసం సంఘం చేపట్టే ప్రతి కార్యక్రమంలో నిబద్ధత పాల్గొ ని సంగం ప్రతిష్టతకు ఎల్లవేళలా కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ నియామకానికి సహకరించిన సంఘం పెద్దలకు,సభ్యులకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గ కార్యదర్శి గుర్రం రాములు డిండి పట్టణ అధ్యక్షుడు మునగపాటి శ్రీను,పున్న




దినేష్,గుర్రం రాకేష్,గుజ్జరి గణేష్,యాదగిరి,పులిజాల రమేష్,బిక్షపతి, సైదులు, రవి, అనిల్, పున్న శివ,పున్న పృథ్వీ, కర్నాటి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రానున్న జడ్పిటిసి,ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో

# రిటర్నింగ్, అసిస్టెంట్, అధికారులకు, ఎన్నికల నిర్వహణపై శిక్షణా తరగతులు

**ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 11

మహబూబాబాద్ జిల్లాకలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో రానున్న జడ్పిటిసి,ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో రిటర్నింగ్, అసిస్టెంట్, అధికారులకు, ఎన్నికల నిర్వహణపై శిక్షణా తరగతులు నిర్వహించారు, ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మాట్లాడుతూఎన్నికల విధి నిర్వహణలో ఎన్నికల సంఘం సూచనలు, ఆదేశాల మేరకు పక్కాగా నిబంధనలు అమలు చేస్తూ పనిచేయాలని, సంబంధిత సిబ్బందికి సూచించారు,జిల్లాలో (18) జడ్పిటిసి స్థానాలకు (18) రిటర్నింగ్ అధికారులు, (193) ఎంపీటీసీ స్థానాలకు (63) మంది రిటర్నింగ్ అధికారులు, (63) మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు, సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బందికిమాస్టర్స్ ట్రైనర్స్ రామయ్య, ప్రవీణ్ లతో ఉదయం, సాయంత్రం సెషన్స్ నిర్వహించడం జరిగిందని ఎలాంటి సందేహాలు ఉన్న నేరుగా గాని ఫోన్ లో గాని క్లారిఫికేషన్ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు, ఎన్నికల ప్రక్రియకు సంబంధించి విధి నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు, ఆటంకాలు లేకుండా ప్రతి



ఉద్యోగి తమకు కేటాయించిన విధులను నిర్వహించాలని, ప్రతి దానికి సమాధానం ఎన్నికల సంఘం జారీ చేసిన ఆర్వో బుక్ లో ఉంటుందని తెలిపారు, ఈ శిక్షణ తరగతులలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు( లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కే.వీరబ్రహ్మాచారి, జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, అన్ని విభాగాల జిల్లా అధికారులు రిటర్నింగ్ అధికారులు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

# నేడు 12-02-25 న టైలరింగ్ శిక్షణకు, ఉచిత టైలరింగ్ కుట్టు మిషన్ల కు నమోదు చేసుకోండి

## - మహిళా శక్తి చైర్మన్: అరుణా రెడ్డి



ముక్కా వారి పల్లి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 11 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె బస్సు స్టాప్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ సచివాలయం ప్రభుత్వ రైతు భరోసా కేంద్రం, ప్రభుత్వం పశు వైద్యశాల ప్రభుత్వ బి.ఎస్.ఎన్.ఎల్ కేంద్రం సమీపంలోని ప్రభుత్వ కెనరా బ్యాంక్ ప్రక్కన ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం నందు మహిళా టైలరింగ్ శిక్షణ కొరకు అర్హులైన వారు నమోదు చేసుకొను గొప్ప అవకాశం కలదని అలాగే ఉచిత టైలరింగ్ మిషన్ల కొరకు నమోదు చేసుకొను గొప్ప అవకాశం కలదని జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి సమాచారం మేరకు జీవనజ్యోతి ఆనంద నిలయం గౌరవాధ్యక్షులు మరియు మహిళా శక్తి ఫౌండేషన్ చైర్మన్ ఏదల్లా. అరుణా రెడ్డి, వర్కింగ్ మేనేజర్ రఘు, మహిళా వర్కింగ్ మేనేజర్ సిద్ధమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.



## శాంతిరామ్ ఐ హాస్పిటల్ వారిచే ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాలు

నల్లమాడ,జన సముద్రం న్యూస్,ఫిబ్రవరి 11:-పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాలు మేరకు సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం నల్లమాడ మండలం నల్లమాడలోని సచివాలయం 1 ఆవరణములో రమావత్ భారతి చాంప్లా నాయక్ ఆధ్వర్యంలో కర్నూలు వారి శాంతిరాం హాస్పిటల్ వారి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేశారు. వందలాది మంది కి కంటి పరీక్షలు నిర్వహించారు.కంటి పరీక్షలు నిర్వహించిన తర్వాత 20 మందికి శాస్త్ర చికిత్స అవసరమని శాంతిరాం హాస్పిటల్ వారి బస్సులో కర్నూలుకి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ దాదిరెడ్డి విశ్వనాథరెడ్డి,నల్లమాడ సర్పంచ్ రమావత్ భారతి చాంప్లా నాయక్.మండల కన్వీనర్ మైలే శంకర,కొట్లో మంజూరెడ్డి,డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, సలాం ఖాన్,నితీష్ కుమార్ (సోను)రషీద్ ఖాన్,కొండ్రెడ్డి బయారెడ్డి, రామప్ప,ఎం రవికుమార్,మహేందర్ నాయక్,కే శంకర్,అబ్బాస్ ఖాన్ రామచంద్ర, సచి వాలయ సిబ్బంది,తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## మామిడితోటకంచకు మంట పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 11 లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామం పలువురు రైతులు, నిమ్మ తోటలు మామిడి తోటలు , ఉలవ, వేసి ఉన్నారు, తోటలకు రక్షణగా కంచ వేసుకుని ఉన్నారు గుర్తుతెలియని వ్యక్తులు ఎవరో ఆ కంచకు అగ్గి పెట్టారు చుట్టుపక్కల ఉన్న పొలాలల్లో ఎండిన గడ్డి, ఉలవ పొట్టు ఉండడం వలన పది ఎకరాల పైన కాలిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆ దారిన వెళుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు ఫైర్ స్టేషన్ కి ఫోన్ చేసి పిలిపించి కొందరు రైతుల సహాయంతో ఫైర్ ఇంజన్ వాళ్ళు మంటలు ఆర్పేయడం జరిగింది ఆ పొలాల రైతులు శ్రీనివాసులకు, ఫైర్ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు



## మాచర్లలో 36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు. మరియు డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షలు.

**ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి.**

**ముఖ్య అతిథిగా డిటిఓ సంజీవ్ కుమార్.**

జనసముద్రం న్యూస్ మాచర్ల, ఫిబ్రవరి 11.వాహన దారులు డ్రైవింగ్ సమయాలలో రహదారి భద్రత నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాల నుండి కాపాడుకోవాలని జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి జి సంజీవ్ కుమార్ అన్నారు. 36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా మంగళవారం ఎంవీఐ శేషురెడ్డి ఆధ్వర్యంలో కెసిపి ఆడిటోరియం, సత్య సాయి విద్యా విహార్ పాఠశాల, న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన అవగాహన కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

డిటిఓ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ డ్రైవింగ్ సమయాలలో వాహనదారులు ఏకాగ్రత పాటించాలన్నారు. రహదారి భద్రత నియమాలు పాటించినప్పుడే ప్రమాదాల నుండి తప్పించుకోవచ్చన్నారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరన్నారు. రోడ్డు భద్రత నియమాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం రోడ్డు భద్రతా నియమాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కెసిపి ప్లాంట్ జనరల్ మేనేజర్ వెంకటరమణ, రిటైర్డ్ ఆర్టీవో జి విజయ పాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి విస్తృతంగా పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



ముక్కావారి పల్లి, జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 11బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే నరేంద్ర వర్మ గారితో సోమి రెడ్డి గారితో మరియు పలు నాయకులుతో కలిసి జోరుగా ప్రచారం నిర్వహించిన ముక్కా రూపానంద రెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా గారిని గెలిపించాలని విస్తృతంగా ప్రచారం చేస్తున్న ముక్కా రూపానంద రెడ్డి నాయకులు ప్రతి ఒక్కరికీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని కోరిన ముక్కా రూపానంద రెడ్డి అనంతరం ఎన్నికల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి పలు సూచనలు వివరించి,బాపట్ల టౌన్ 32 వార్డు నందు విస్తృతంగా పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రైల్వేకోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి ఈ కార్యక్రమంలోబాపట్ల ఎన్ .డి.ఏ,కుటమినాయుకులు,కార్యకర్తలుపెద్దఎత్తున పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా! చర్యలు తప్పవంటున్న బయ్యారం సీఐ.



జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 10మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో గార్ల బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, ఎస్పీ సుధీర్ కేతన్ ఆదేశానుసారం గార్ల బయ్యారం మండలాలలో ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పంటున్నారు ఇసుకతో ట్రాక్టర్లు దొరికినయెడల పీడీ యాక్ట్ కేసులు నమోదు చేసి ట్రాక్టర్లు సీజ్ చేస్తాం నిబంధనలకు విరుద్ధంగా ఎవరో అతిక్రమించిన కఠిన శిక్షలు అమలు జరుపుతామని విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గార్ల బయ్యారం మండలాలలో యూత్ మత్తు పదార్థాలు అలవాటు పడి వారి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని మత్తు పదార్థాలతో ఎవరైనా కనబడితే వారిని క్షమించేది లేదని ఈ సందర్భంగా మాట్లాడటం జరిగింది మండల కేంద్రంలో ఎవరైనా అవినీతికి పాల్పడిన కఠిన చర్యలు తప్పంటున్నారు.



## రైతులు విశిష్ట గుర్తింపు సంఖ్యకు నమోదు చేసుకోవాలి. మాట్లాడుతున్న ఏవో నిర్మలాదేవి.

జన సముద్రం న్యూస్ ,ఫిబ్రవరి 11,పుల్లల చెరువు .

కేంద్ర ప్రభుత్వం అందించే 11 సంఖ్యల విశిష్ట గుర్తింపు సంఖ్య కు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిని పి.నిర్మలాదేవి అన్నారు.మండలంలోని ముటుకుల,గంగవరం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఏవో నిర్మలాదేవి మాట్లాడుతూ,కేంద్రప్రభుత్వం 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్యను ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందించనుందని ఆమె తెలిపారు.ప్రతిరైతు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలు రాయితీలు పొందాలంటే తప్పనిసరిగా గుర్తింపు సంఖ్య కు నమోదు చేసువాలని ఆమె అన్నారు.గుర్తింపు సంఖ్యకు నమోదు చేయించుకోవటంవలన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలనుండి వచ్చే వివిధ పథకాలైన పెట్టుబడి రాయితీ,ఎరువుల రాయితీ,పంటల బీమా,కనీస మద్దతు ధర,పీఎం కిసాన్,పంటల రుణాలు,వ్యవసాయ,అనుబంధ సంస్థల సేవలకు ఈ విశిష్ట సంఖ్య ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు.రైతులు పట్టాదారు పాస్ పుస్తకం,ఆధార్ కార్డు ను తీసుకొని రైతు భరోసా కేంద్రాలలోని గ్రామ వ్యవసాయ సహాయకుల వద్దకు వెళ్లి విశిష్ట గుర్తింపు సంఖ్య కు నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.కొండా నాయక్,కృష్ణా నాయక్ పాల్గొన్నారు.



## చింతగూడ గల్ఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూదరి నాగేష్ కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం

జనసముద్రం న్యూస్ జన్నారం మండలం

ఫిబ్రవరి 11 మంగళవారం రోజున మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని చింతగూడ గ్రామానికి చెందిన పూదరి నాగేష్ ఇరాక్ గల్ఫ్ నుంచి వచ్చిన ఐదు రోజులకే ఓ ప్రమాదంలో మరణించాడు అతని కుటుంబాన్ని ఆదుకోవాలని మంచి హృదయంతో చింతగూడ గల్ఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేడు అతని భార్య అత్తమామలకు 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయం పూదరి నాగేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు అనంతరం ఉపాధ్యక్షులు కొండకూరి ప్రశాంత్ మాట్లాడుతూ మిత్రుడు నాగేష్ చనిపోవడాన్ని మా గల్ఫ్ అసోసియేషన్ సభ్యులమైన మేము అతని మరణం చాలా బాధాకరంగా మా మదిలో తీరని లోటుగా మిగిలిందని వారు వాపోయారు ఈ యొక్క కార్యక్రమంలో గల్ఫ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కొండుకూరి ప్రశాంత్ మాజీ అధ్యక్షులు జాదవ్ జగదీష్ నాయక్ మెండే సత్యం క్యాషియర్ ఆరే లింగమూర్తి అకౌంటెంట్ బాదావత్ రాజు నాయక్ గల్ఫ్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ములుమూరి నాగేష్ జక్కుల లక్ష్మణ్ నీరటి రాజేందర్ మామిడిపల్లి అశోక్ శ్రీ పాదం రవీంద్ర చారి మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు





## పెద్దపాపయ్యపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా పోసు రాజమౌళి ఎన్నిక

**గ్రామ అధ్యక్ష ఎన్నిక తదనంతరం కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో రాజమౌళికి చిరు సన్మానం**

(జనసముద్రం న్యూస్ హుజురాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 11) హుజురాబాద్ మండలంలోని పెద్దపాపయ్యపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు పోసు రాజమౌళి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులుగా సింగపూర్ గ్రామంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ గా ఆధ్వర్యంలో అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పోసు రాజమౌళి మాట్లాడుతూ గ్రామ అధ్యక్ష పదవికి సహకరించిన ప్రణవ్ బాబు కి ,కాంగ్రెస్ పార్టీ మండల,గ్రామ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాంద్ పాషా,కొక్కుల రవీందర్ ,నరెడ్ల ఇంద్రసేనారెడ్డి,సంగెం కృష్ణమూర్తి ,నరెడ్ల వినోద్ రెడ్డి, ఇసంపెల్లి రాజేందర్, ఓదెలు తదితరులు పాల్గొన్నారు



## వెలుగు రిపోర్టర్ కురిసేట్టి నాగబాబు కుమారుడి ని పరామర్శించిన జనసేన పార్టీ-పోలవరం శాసనసభ్యులు చిర్రి. బాలరాజు,మాజీ ఎమ్మెల్యే తాటి

జనసముద్రం న్యూస్. అశ్వరావుపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయినటువంటి ఉమాదేవి అబ్బాయి , అగ్ని ప్రమాదం కారణంగా శరీర భాగాలు కాలడంతో వారిని వారి కుటుంబ సభ్యులు పరామర్శించడానికి వెళ్లిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం – పోలవరం నియోజకవర్గం శాసనసభ్యులు చిర్రి బాలరాజు బాధితుడని పరామర్శించి, ధైర్యం చెప్పి, వారి కుటుంబానికి జనసేన పార్టీ నుంచి భరోసా కల్పిస్తూ , పార్టీ ఎప్పుడూ తోడుగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఏలూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమునుగు రవి ,అశ్వరావుపేటమాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వరావు , జనసేన పార్టీ ఇంచార్జ్ దేగల రాము , జీలుగుమిల్లి మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, కార్యకర్తలు , నాయకులు మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్: ఆమనగల్ పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్ నందు.ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమనగల్ ట్రస్మా వారు నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల పేరణ సదస్సు ముఖ్య అతిథులుగా .టాస్క్ .సి ఓ ఓ. చెర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి . మరియు ప్రముఖ మోటివేష్నల్ స్పీకర్ మహేందర్ గురు. పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గ వ్యాప్తంగా 20 కి పైగా స్కూల్స్ నుండి 1200 మంది వరకు విద్యార్థులు పాల్గొన్నారు,1200 మంది విద్యార్థులందరికీ ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఎగ్జామ్స్ కిట్(ప్యాడ్స్ %ఽ% పెన్స్) పంపిణీ చేయడం జరిగింది.ఈ సంధర్భంగా...సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. మాట్లాడుతూ.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రణాళి కబద్ధంగా చదువుతూ ఉన్నత శిఖరాలను చేసుకోవాలని తెలుపుతూ పదవ తరగతి పరీక్షల్లో నియోజకవర్గ వ్యాప్తంగా మంచి ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువైన సూచనలు అందించాలని.తెలియజేశారు..ఇంత చక్కటి కార్యక్రమం ఏర్పాటు చేసి ఐక్యత ఫౌండేషన్ భాగస్వామ్యం చేసినందుకు ఉపాధ్యాయుల బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించి విజయవంతం చేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. ట్రాస్మా తరుపునుండి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో.ఆమనగల్ ఎం.ఇ.ఓ.పాండు ,తలకొండపల్లి ఎం.ఇ.ఓ చాంప్ల నాయక్.ట్రస్మా స్టేట్.అడ్వైజర్స్ టి.వెంకటయ్య,చుక్క అల్లాజి గౌడ్,ఎ.నిరంజన్,ఆమనగల్ ట్రస్మా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ శివలింగం,ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, ట్రెసరర్ రమేష్, ట్రస్మా సభ్యులు మహమూద్,సుదీర్ రెడ్డి,శేఖర్,వెంకటేష్, తిరుమలేశ్, ఆంజనేయులు ,శ్రీనివాస్, అశోక్ రెడ్డి,సువర్ణ గోవర్ధన్ రెడ్డి,జంగయ్య,చంటి,మల్లేష్,బిజ్జు,రమేష్,లతో పాటు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నరేంద్ర గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,చంద్రశేఖర్,అభినవ్ రెడ్డి,రాజశేఖర్, కొండల్ రెడ్డి,కృష్ణ యాదవ్. తదితరులు పాల్గొన్నారు.




## టీఎస్ జె యు - ఎన్ యు జె (ఇండియా) మండల కమిటీ అధ్యక్షులుగా మంద విక్రమ్ నియామకం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 11 మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో

తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ – నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) కేసముద్రం మండల కమిటీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిర్రగోని ఉదయ్ ధీర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కేసముద్రం మండల అధ్యక్షులుగా ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మంద విక్రమ్, ప్రధాన కార్యదర్శిగా అర్పణ పల్లి గ్రామానికి చెందిన గంధసిరి యాకయ్య,కోశాధికారిగా నారాయణపురం గ్రామానికి చెందిన తాడూరి ఉమా మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అలాగే ఉపాధ్యక్షులుగా సోమారపు శ్రీరాములు,కందుకూరి రాజేంద్ర చారి, కార్యవర్గ సభ్యులుగా చల్లమల్ల కిరణ్, మిట్ట గడుపుల మహేందర్, జన్ను శ్రీను, కాసు సతీష్, బోడ ప్రశాంత్ ,గంధం భరత్, జగన్ తదితరులను నియమించడం జరిగింది.ఈ సందర్భంగా మండల నూతన అధ్యక్షులు మంద విక్రమ్ మాట్లాడుతూ జర్నలిజం వృత్తిలో కొనసాగుతూ, నిరంతరం ప్రజా సమస్యలను వెలికితీస్తూ, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటున్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలపై పోరాటం జరుగుతుందని అన్నారు.వర్కింగ్ జర్నలిస్టులుగా అనేక సమస్యలను ఎదుర్కొంటూ వృత్తిని భద్రతతో నిత్యం అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటున్న జర్నలిస్టు ప్రతినిధుల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా,నిత్యం ప్రజా సమస్యలపై పోరాడటం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.అలాగే మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన జిల్లా బాధ్యులకు,సంఘం సభ్యులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

### ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్

### ఇసుకసురూలపై కఠినంగా వ్యవహారించాలని, కేసులు నమోదు చేసి కట్టుదిట్టం చేయాలనీ అధికారులను అదేశించిన



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 11 మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ జిల్లా పరిధిలో అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా



ఇసుక అక్రమ రవాణా పై పోలీసు శాఖ దాడులు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఎవరైనా ఇసుక రవాణా చేస్తే కఠిన మయిన సెక్షన్స్ కింద ( పి డిపిపి )యాక్ట్ ( ఎం ఐ ఎన్ఈసి) యాక్ట్ కేసులు పెట్టడం జరుగుతుంది అని అన్నారు.ఇసుక అక్రమ రవాణా, నిరోధించేందుకు 100 కు డయల్ చేసి పోలీసు వారికీ సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. జిల్లాలో ఎవరైనా, ఎక్కడైనా ఇసుకను అక్రమంగా తరలించినా, అధిక ధరలకు విక్రయించినా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ప్రభుత్వం కేటాయించిన ఇసుక రీచ్‌లు, స్టాక్ పాయింట్ల భద్రత చర్యలు చేపట్టనున్నట్టు సూచించారు. పోలీసు వారి సూచనలకు విరుద్ధంగా ఎవరైనా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతి పొందిన వారికి మాత్రమే రాష్ట్రంలో ఇసుక తరలించేందుకు, విక్రయించేందుకు అనుమతి ఉందన్నారు. ఇతరులు ఎవరైనా తాము ఇసుక సబ్ కాంట్రాక్టర్స్ అని, ఇతర పేర్లతో ఎటువంటి లావాదేవీలు జరిపినా అటువంటి వారిపై క్రమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ హెచ్చరించారు.

## టా ప్ర ఆధ్వర్యంలో కరీంనగర్ జనల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ కి మెమోరాండం



జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధికరీంనగర్ పట్టణంలోని రీజనల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ కార్యాలయం ముందు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ ఆధ్వర్యంలో ఈపీఎస్ పెన్షనర్స్ కేంద్ర కమిటీ పిలుపుమేరకు ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం రీజనల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ శ్రీ సెల్వాట్కర్ తానయ్య కరీంనగర్ మెమోరాండం సమర్పించనైనది. ఈ సందర్భంగా టా ప్రా జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈపిఎస్ 95 పెన్షనర్లపట్ల మానవతా దృక్పథంతో ఆలోచించి కనీస పెన్షన్ 9000 బేసిక్ తో పాటు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా డీఏను కూడా చెల్లించాలని డిమాండ్ చేసినారు అదేవిధంగా ఈపీఎస్ పెన్షనర్స్ కు ట్రావెలింగ్ కన్సిషన్ తో పాటు వారి కుటుంబానికి పూర్తిస్థాయిలో మెడికల్ రికవరీ సౌకర్యం కల్పించి అత్యల్ప పెన్షన్ పొందుతున్న




వీరికి రేషన్ కార్డు సౌకర్యము కల్పించాలని కోరినారు ఈపీఎస్ పెన్షనర్స్ కార్పస్ ఫండ్ నిధులు ప్రైవేటు పరం కాకుండా జాగ్రత్త వహించి కార్పస్ పండు పై వచ్చే ఇంట్రెస్ట్ కు అనుగుణంగా పెన్షన్ 5800 రూపాయలు చెల్లించవలసి ఉన్నప్పటికీ 1486 చెల్లించడం సరికాదని తెలుపుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసినారు. ధర్నా కార్యక్రమంలో టా ప్ర జిల్లా కోశాధికారి ఇరువంటి తిరుమలయ్య ,జిల్లా ఉపాధ్యక్షులు పుల్లేల మల్లయ్య,సయ్యద్ మునురుద్దీన్ నల్ల ప్రభాకర్ రెడ్డి ,నాయకులు తూముల సురేందర్ రెడ్డి, కేశిరెడ్డి రామచంద్రారెడ్డి, డి గోపాల్ రెడ్డి, పోచయ్య, ఎస్ నర్సింగారావు ,ఐ నరసయ్య తదితరులు పాల్గొని విజయవంతం చేసినారు

## త్రిబుల్ ఆర్ రైతులకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే రైతులతో పాటు ధర్నా నిర్వహిస్తే కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేక విమర్శిస్తున్నారు

### -భువనగిరి పట్టణ బిఆర్ఎస్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.11)

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి నిన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒక ప్రైవేటు సంస్థ భువనగిరి నియోజకవర్గంలో పైళ్ల శేఖర్ రెడ్డి పాలన బాగుందా కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాలన బాగుందా అని ఓటింగ్ నిర్వహిస్తే ప్రజలందరూ శేఖర్ రెడ్డి పాలన బాగుందని ఓటింగ్ ద్వారా చెప్పడాన్ని జీర్ణించుకోలేక కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ వాళ్ళ స్థాయికి తగ్గట్టుగా కాకుండా సోయి లేకుండా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పైన మాట్లాడడం జరిగింది.ఆ మాటలను ఖండిస్తూ మరొకసారి మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదు అని హెచ్చరిస్తున్నాం.భువనగిరి పట్టణంలో మెయిన్ రోడ్డు మరియు భువనగిరి పెద్ద చెరువు కట్ట,కాలేజీ గ్రౌండ్,అర్బన్ కాలనీ రోడ్డు,కిసాన్ నగర్ రోడ్డు,సమ్మద్ చౌరస్తా రోడ్డు,ఆజాద్ రోడ్డు,కందకం,కుమ్మరివాడ పెద్ద మోరీ మరియు ప్రతి వార్డులో సీసీ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లు మరియు పార్కులు ఇలా ఎన్నో మంచి అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగింది.అదేవిధంగా కల్యాణ లక్ష్మి,షాది ముబారక్ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టి లక్ష రూపాయల చెక్కులను అందిస్తే చెక్కుతో పాటు వధూవరులకు పట్టు వస్త్రాలను మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి సొంత నిధులతో అందివ్వడం జరిగింది.గత తొమ్మిది సంవత్సరాలలో ప్రతి రంజాన్ కి ముస్లిం సోదరులకు రంజాన్ కిట్లను సుమారు 6 కోట్ల రూపాయలతో అందరికీ రంజాన్ కిట్లను ఇవ్వడం జరిగింది.అదేవిధంగా ముస్లిం సోదరులు రంజాన్ మరియు బక్రీద్ రోజు నమాజ్ చదవడానికి ఈద్గా సరిపోవడం లేదనే ఆలోచనతో కొత్త ఈద్గా కోసం స్థలాన్ని కేటాయిస్తూ అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేసింది మీ కండ్లకు కనిపించడం లేదా,ఎంతోమంది పేద విద్యార్థులు చదువుకోవడానికి ఆర్థిక సహాయం చేసిన మహా నాయకుడు మాజీ ఎమ్మెల్యే.తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి భువనగిరి జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు చేసుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని మరియు ఈరోజు పాలన చేస్తున్న ఎమ్మెల్యే కూర్చునే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ మరియు జిల్లా గ్రంథాలయం కొత్త భవనాన్ని నిర్మించింది కూడా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డె.గత అసెంబ్లీ ఎలక్షన్ల ప్రచారంలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాయగిరి నుండి త్రిబుల్ ఆర్ రోడ్డును మేము గెలిస్తే తప్పకుండా మార్చేస్తామని మాయమాటలు చెప్పి గెలిచాక మోసం



చేస్తూ కనీసం ఆ గ్రామాలలో తిరగలేని పరిస్థితిలో ఉన్నారు.మీరు ఈ క్రమంలో త్రిబుల్ ఆర్ రైతులకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే రైతులతో పాటు ధర్నా నిర్వహిస్తే జీర్ణించుకోలేక విమర్శిస్తున్నారు.మా మాజీ ఎమ్మెల్యే భూమిలో ప్రభుత్వ భూమి ఉంది అని ఆరోపిస్తూ గుట్టలన్నీ కబ్జా చేశారని మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారు.మీరు అధికారం మీ చేతుల్లోనే ఉంది కదా సర్వే చేపించి ప్రభుత్వ భూమి నిజంగానే ఉంటే ఆ భూమిని ప్రభుత్వం తీసుకోవాల్సిందిగా విలేకరుల ద్వారా కాంగ్రెస్ నాయకులకు తెలియజేస్తున్నాము.ఎస్ ఎల్ ఎన్ ఎస్ డిగ్రీ కాలేజ్ వెనకాల ఏవైతే కొండలు,గుట్టలు తీసేసి వెంచర్ చేస్తున్నారని మీరు పదేపదే మాట్లాడుతున్నారో ఆ గుట్టలు కుంభం శ్రీరామ్ రెడ్డి పైన ఉన్నాయి కదా,గుట్టలు తీసేసి మీరే కదా వెంచర్లు చేసింది.కాంగ్రెస్ నాయకులు స్థాయి మీరీ మాట్లాడితే బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కూడా ఇకముందు సహించం వారి స్థాయికి తగ్గట్టుగా మాట్లాడి వారి స్థాయిని వారు కాపాడుకోవాల్సిందిగా హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏవి కిరణ్ కుమార్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు కాజాజుముద్దీన్,తాడం బిక్షపతి, నాయకులు సిద్దుల పద్మ,బర్రె రమేష్,బబ్లు,తుమ్మల పాండు,కాజం, ఇస్మాయిల్, శివ,సుభాష్, ముజీబ్, అంజద్, చాగంటి నరసింహ, మల్లేష్, అమీరుద్దీన్, ఆమీర్, సైదులు తదితరులు పాల్గొనడం జరిగింది



## శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.11)జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలంలోని గొల్లగూడెం గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,పొట్టోల శ్యామ్ గౌడ్.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సత్యనారాయణ,మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్,యూత్ కాంగ్రెస్ బీబీనగర్ పట్టణ అధ్యక్షులు ఉప్పలంచి శ్రీకాంత్,యూత్ కాంగ్రెస్ నాయకులు కుమార్ యాదవ్,యాస మహేందర్ రెడ్డి మరియు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## డీఈఓ ని కలిసిన ట్రస్మ నూతన కమిటీ

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి యాదాద్రి జిల్లా టా స్మానూతన అధ్యక్షుని పాలకుర్ల వెంకటేశం సమక్షంలో డీఈఓ సత్యనారయణ గారిని మర్యాద పూర్వంగా కలిసినారు. డివోసత్య నారయణ సభ్యులందరినీ అభినందించాడుఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సోమి రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, కోశాధికారి వంగారి పాండుభువనగిరి మండల అధ్యక్షుడు చిన్నప్ప సలహాదారుడు రంగారావు, వెంకటేష్ పాల్గొన్నారు

## రేపు హైదరాబాద్ లో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

### -తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా



యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.11)జనసముద్రం న్యూస్ భువనగిరి:-రేపు బుధవారం రోజున మధ్యాహ్నం 2 గంటల నుండి సుందరయ్య విజ్ఞాన కేంద్రం,హైదరాబాదులో " కేంద్ర బడ్జెట్ - గ్రామీణ పేదలపై ప్రభావం " అనే అంశంపై నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సులో వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో గ్రామీణ వ్యవసాయ కూలీలకు,రైతులకు ,పేదలకు,ఉపాధి హామీ కార్మికులకు,వృత్తి దారులకు తీవ్రమైన నష్టం జరిగిందని అన్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి కార్మికులకు 2.5 లక్షల వేల కోట్ల రూపాయలు కేటాయించ వలిసి ఉండగా కేవలం 86 వేల కేటాయించి చేతులు దులుపుకుంటే ఎట్లాఅని ప్రశ్నించారు.గ్రామాలలో విద్య,వైద్యం,ఉపాధి,సంక్షేమం లాంటి రంగాలను బలోపేతం చేయడానికి కూడా ప్రభుత్వము సరైన నిధులు కేటాయించలేదని అన్నారు.గ్రామాలు,గ్రామాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి చెందితేనే ఈ దేశం ముందుకు పోతుందని అలాంటి గ్రామాల విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఈ విధానాలకు వ్యతిరేకంగా రేపు హైదరాబాదులో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సుకు అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ అధ్యక్షులు విజయ్ రాఘవన్,ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ తో పాటు రాష్ట్ర అద్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.నాగయ్య,ఆర్.వెంకట్రాములు పాల్గొంటున్నారని నర్సింహ తెలియజేసినారు.



## ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపుతో అమ్మ పేరుతో మొక్కల పంపిణీ చేస్తున్న

### హరిత మిత్ర అవార్డు గ్రహీత. దైద వెంకన్న

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 11

మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో మంగళవారం మిల్ట్రీ కాలనిలో నివాసం ఉంటున్న

గాడిపెల్లి గిరి.సుమలత దంపతులకు. హుండీలో పూల మొక్కలు పెట్టి ఇచ్చన హరిత మిత్ర అవార్డు గ్రహీత.దైద వెంకన్న ఈ సందర్భంగా మొక్కల సంరక్షకులు దైద వెంకన్న లు మాట్లాడుతూ.......రాబోయే భావితరాల కోసం నా జీవితాన్ని అంకితం చేసి 16 సంవత్సరాలుగా మొక్కలు నాటుతున్నను. మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని పిలుపు మేరకు ఏప్రిల్ 1- 2024 నుంచి అమ్మ హరిత దీక్షా తీసుకొని అమ్మ పేరుతో లక్ష మొక్కలు నాటలని సంకల్పంతో ఇప్పటి వరకు నాకు వచ్చే ఆదాయంలో కొంత డబ్బులతో పూల.పండ్ల మొక్కలు. హుండీలు కోని ఇప్పటి వరకు 5 వేల మొక్కలు ఇచ్చానని అన్నారు. మీరుకూడ మీ వంతుగా రాబోయే భావితరాల కోసం మీ పుట్టిన రోజు గాని.పెల్లి రోజు గాని. మీ అమ్మల పేరుతో మొక్కలు నాటాలని కోరుకుంటున్నా నాని అన్నారు. ఈ కార్యక్రమంలో గాడిపెల్లి వర్ష పాల్గొన్నారు.




## మానుకోట మాజీ సర్పంచ్ నెహ్రూ నాయక్ కుటుంబానికి పరమార్శ

### కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి

### కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్

### బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గూగులోత్ వీరు నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 11

మహబూబాబాద్ జిల్లా కురవి మండలం నేరడ గ్రామం కాకులబోడు కిమా తండా కి చెందిన మహబూబాబాద్ మాజీ సర్పంచ్ భూక్య నెహ్రూ నాయక్ మాతృమూర్తి భూక్య లక్ష్మి ఇటీవల మరణించగా వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని పార్థిస్తూ పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కేసముద్రం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్,కేసముద్రం బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్,ఈ కార్యక్రమంలో వీరి వెంట రమణ,ఇస్లావత్,ఎర్రం శెట్టి అశోక్,నవీన్,రాజు తదితరులు ఉన్నారు..

## రంగరాజన్ పై దాడి చేసిన వారికి కఠిన శిక్ష అమలు చేస్తు రామరాజ్యం పేరుతో ఉన్న సంస్థ ను నిషేధించాలి

### దేవరకొండ నర్సింహ చారి అధ్యక్షుడు జిల్లా సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి




జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి చిలుకురు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీ రంగరాజన్ పై దాడి చేసిన ఘటన ఖండిస్తూ జిల్లా సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షుడు దేవరకొండ నర్సింహ చారి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించాము రామరాజ్యం అనే పేరుతో వీరరాఘవరెడ్డి సంస్థ ను ఏర్పాటు చేసి అ సంస్థ పేరుతో చాలా మంది ని బెదిరింపులకు గురి చేస్తు అనేక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డ వారు శ్రీ రంగరాజన్ గారి పై కిరాతకంగా భౌతిక దాడులు చేయటం సిగ్గు చేటని అని అటువంటి వారిపై కఠిన చర్యలు చేపట్టి రామరాజ్యం అనే సంస్థ ను నిషేధం విధించి అ సంస్థ లో ఉన్న ఖమ్మం నిజామాబాద్ కు సంబంధించిన అందరినీ అరెస్టు చేసి చట్ట బద్ధ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు దేవరకొండ నర్సింహ చారి మాట్లాడుతూ దాడి జరిగిన విషయాన్ని తెలుసుకొని కఠిన చర్యలు చేపట్టాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బి ఆర్ ఎస్ నేత కెటిఆర్ పరామర్శించి ధైర్యం చెప్పినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతూ కఠిన శిక్ష అమలు కు అవసరమైతే క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి దుండగులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కప్పగంతుల నాగరాజు శర్మ ఉత్సవ సమితి అధ్యక్షులు రత్న పురం శ్రీశైలం సోమేశ్వరాలయం చైర్మెన్ కొల్లూరి రాజు మాజీ చైర్మెన్ తాడెం రాజశేఖర్ మచ్చ నర్సింహ గౌడ్ సత్యనారాయణ చారి భీష్మ పంతులు మనీ పంతులు కా లేర్ లక్ష్మణ్ శివ మురళి అశోక్ గౌడ్ అయిలయ్య ఆంజనేయులు చారి రాజు ప్రేమ్ రవి లు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

## అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న మోడ్రన్ ధోబి ఘాటులను వెంటనే పూర్తి చేయాలి

### ఉచిత విద్యుత్ బకాయిలను వెంటనే చెల్లించాలి

### రజకులకు ఇచ్చిన హామీలన్నిటిని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి

### -వడ్డెబోయిన వెంకటేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం(టిఆర్వీఎస్)




యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.11)

జనసముద్రం న్యూస్ ఆలేరు పట్టణ కేంద్రంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వడ్డెబోయిన వెంకటేష్ మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం ఆలేరు పట్టణంలో రెండు కోట్ల నిధులు కేటాయించి మోడ్రన్ ధోబిఘాటులను ప్రారంభించి అసంపూర్తిగా బేస్మెంట్,పిల్లర్ల వరకు నిర్మాణం చేసి అసంపూర్తిగా నిర్మాణం చేపట్టారని అన్నారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి అసంపూర్తిగా ఉన్నటువంటి మోడ్రన్ ధోబి ఘాటును వెంటనే పూర్తి చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో రజకులకు ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని ఆ హామీలను అన్నిటినీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అత్యంత వెనుకబాటులో ఉన్న సేవావృత్తులైన ఇల్లు లేనటువంటి రజకులకు మొదటి ప్రాధాన్యతగా బీసీఏ కోటలో ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.జీవో నెంబర్ 2 ప్రకారం అమలవుతున్నాము ఉచిత విద్యుత్ పథకానికి సంబంధించినటువంటి విద్యుత్ బకాయిలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థకు చెల్లించి ఉచిత విద్యుత్ పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని కోరారు.ప్రభుత్వం సకాలంలో ఉచిత విద్యుత్ బకాయిలను చెల్లించకపోవడంతో ఇస్త్రీ చేసుకున్న వృత్తిదారులపై అదనపు ఆర్థిక భారం పడుతుందని ఒక్కోవృత్తిదారుడు ఏసిడి బిల్లు ఉచిత విద్యుత్ పథకం ప్రారంభమైన తర్వాత కొద్ది రోజుల నుండి రూ.2000 నుండి రూ.4000 వరకు అంతకు ఎక్కువగా కూడా అదనంగా చెల్లిస్తున్నారని,ప్రభుత్వం విద్యుత్ బకాయిలను వెంటనే చెల్లించకపోవడంతో విద్యుత్ అధికారులు ఇచ్చే బిల్లుల్లో 30 నుండి 60 వేల వరకు బిల్లులు ప్రింట్ ఇవ్వడంతో వృత్తిదారులు ఆందోళన చెందుతున్నారని,ప్రభుత్వం వెంటనే బకాయిలను చెల్లించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.ఇందిరమ్మ పథకంలో బీసీ ఏ కోటలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని,50 సంవత్సరాలు పైబడిన వృత్తిదారులందరికీ పెన్షన్ ఇవ్వాలని,ప్రమాద బీమా వర్తింపజేయాలని,వృత్తి చేసుకుంటూ చనిపోయిన వృత్తిదారులందరికీ 10 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాబోయే బడ్జెట్లో రజక వృత్తిదారుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.రజకులకు ఇచ్చినటువంటి హామీలన్నింటిని అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వడ్డేమాన్ బాలరాజు, వృత్తి దారులు ఆలేటి బాలరాజ్,నమిలే బాలమని,నమిలే కవిత,మర్రిపల్లి ప్రకాష్,వడ్డేమాన్ సత్తయ్య,గాజరాజుల లాలయ్య,వడ్డెమాను అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే రోజులు బీఆర్ఎస్ ప్రభుత్వానివే

### కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరిత రాజకియాలు మానుకోవాలి

### మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు.



జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట్: ఫిబ్రవరి 11:రాబోయే రోజులు బీఆర్ఎస్ ప్రభుత్వానివే నని,కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరిత రాజకియాలు మానుకోవాలి అనిమాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు హెచ్చరించారు. మంగళవారం మున్సిపాలిటీ లోని కే.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా నడిపెల్లి దివాకర్ రావు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకుల పైన ఎన్ని అక్రమ కేసులు పెట్టిన బయపడేదే లేదు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కక్షపూరిత రాజకీయంలో భాగంగా ఏ కార్యకర్తకు ఇబ్బంది వచ్చినా,అక్రమ కేసులకు గురైన వారికి తోడు,నీడగా బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని కార్యకర్తలు అందరు ధైర్యంగా ఉండాలని అన్నారు. ఇప్పుడు పార్టీలో ఉన్న ఒక్కో కార్యకర్త వంద మంది కార్యకర్తలతో సమానం అని అన్నారు.రాబోయే స్థానిక సంస్థలలో కష్టకాలంలో పార్టీ కి అండగా ఉన్న వాళ్ళకే ప్రాధాన్యత, అవకాశాలు ఉంటాయని తెలిపారు.ఓడిన గెలిచిన నాయకులంతా ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజా సమస్యల పై పోరాడాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో విఫలమైన సందర్భంలో వారి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు.రాబోయే స్థానిక సంస్థలలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు పట్టం కడతారన్నారు.రాబోయే రోజులలో బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నడిపెల్లి విజిత్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ నల్మస్ కాంతయ్య, వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు చుంచు చిన్నయ్య, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పాదం శ్రీనివాస్, అంకతి గంగాధర్, మైనార్టీ నాయకులు చాంద్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,మాజీ ఉప సర్పంచులు, మాజీ ఎంపీపీలు, మాజీ వైస్ ఎంపీపీలు,మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు,బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక:

జన సముద్రం న్యూస్ జైపూర్ ఫిబ్రవరి 11: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక 12-02-25 తేదీన చెన్నూర్ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేస్తున్నట్టు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు, జైపూర్, చెన్నూర్, భీమారం, కోటపల్లి పరిధిలోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ బిల్లులపై ఇతర విద్యుత్ సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చునని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార సమావేశానికి విద్యుత్ శాఖ సి జి ఆర్ ఎఫ్ చైర్మన్, ఎస్ ఇ వి గంగాధర్, డి ఈ ఎంఎం కైసర్, ఏ డి ఈ వేణు గోపాల్ పాల్గొంటారని ప్రజలు పాల్గొని సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురా వాలన్నారు



## పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు

జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 11 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)

పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం సముదాయంలో తేదీ: 6 ఫిబ్రవరి నుంచి జిల్లా ప్రజల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. ఈ హెల్ప్ డెస్క్ లో ఇద్దరు సిబ్బంది అందుబాటులో ఉంటున్నారు. ఈ హెల్ప్ డెస్క్ ముఖ్య ఉద్దేశం ఏమిటంటే వివిధ సేవలకై జిల్లా నలుమూలల నుండి వచ్చే ప్రజలకు కలెక్టర్ కార్యాలయంలో గల వివిధ శాఖల అధికారుల మొత్తం వివరాలను శాఖల వారీగా రూమ్ నెంబర్లను తెలియపరుస్తారు. తద్వారా ప్రజలకు వారు వచ్చే పని సులభతరం అవుతుంది. ఈ సౌకర్యాన్ని పెద్దపల్లి జిల్లా ప్రజలు ఉపయోగించుకోగలరని హెల్ప్ డెస్క్ లో పనిచేసే సిబ్బంది తెలియజేశారు.

## జన్నారంలో 4000 పెన్షన్ ఇప్పిస్తానని ఓ వికలాంగుడి వద్ద 2000 దొంగలించి పరారైన వ్యక్తి



జనసముద్రం న్యూస్ జన్నారం మండలం

ఫిబ్రవరి 11 మంగళవారం రోజున మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన ఓ వికలాంగుడి వద్ద తనకు వచ్చే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న 4000 రూపాయల పెన్షన్ కు అప్లై చేయడానికి రెండు వేల రూపాయలు ఇస్తే నీకు పెన్షన్ వచ్చేలా చేస్తానని వికలాంగుడు వద్ద గుర్తుతెలియని వ్యక్తి 2000 రూపాయలు తీసుకొని పరారైనాడు కావున జన్నారం మండలంలో ఉన్న వివిధ గ్రామాల ప్రజలు ఎవరిని నమ్మవద్దని ఎవరైనా మాయమాటలు చెప్పినచో అనుమానం వస్తే జన్నారం పోలీస్ వారికి తక్షణమే సమాచారం ఇవ్వాలని జన్నారం మండల అధికారులు కోరారు



## ఉచిత శిక్షణను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి

### ఐటీడీఎ పిఓ కుష్బూ గుప్తా ఖానాపూర్ నియోజకవర్గం

జన సముద్రం న్యూస్ఫిబ్రవరి 11. ఉచిత శిక్షణను సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలని ఉట్నూర్ ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా మంగళవారం పత్రికా ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐటీడీఏ ఉట్నూర్ పరిధిలో గల ఎస్ ఎస్ సి పూర్తి చేసిన గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు కేసి పుల్లయ్య ఫౌండేషన్ మరియు యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో 45 రోజులు పాటు ఉచిత శిక్షణతో కూడిన ఉచిత వసతి భోజనం సౌకర్యం కల్పించి శిక్షణ పూర్తయిన తర్వాత ప్రముఖ ప్రైవేట్ సంస్థలలో నెలకు 18 నుండి 25 వేల వరకు వేతనం కల్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించు. ఆసక్తిగల గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు తమ యొక్క విద్య అర్హత పదో తరగతి ఎస్ ఎస్ సి మేమో వయస్సు 18 నుండి 35 వరకు గల గిరిజన నిరుద్యోగ యువతి యువకులు కుల ధ్రువీకరణ పత్రము తీసుకొని ఉట్నూర్ ఐటీడీఏలోని గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రం నందు తమ యొక్క పేర్లను నమోదు చేసుకోవాలని అన్నారు. పూర్తి సమాచారానికి9493535052.966748105.6281667501సంప్రదించండి అని అన్నారు.